# AWARENESS OF CYBER CRIME

The resource person A.NaveenNarasimha Murthy, Circle Inspector, Hanuman Junction Station, said “Creating awareness on cybercrimes among student population is of crucial importance. We need to substantially improve our knowledge regarding internet safety and issues of illegal internet usage to prevent cybercrimes. Most crimes in recent days have been committed using computers as a tool.” He further added that while some criminal cases have come to light, many have not. These crimes occur not only in our states but also at national and international levels. He expressed his regret that young people are behind such criminal activities.

Students were also made aware of different types of cybercrimes such as email bombing, hacking, salami, phishing, identity fraud, ATM skimming, web banking, cyber stalking, online lottery fraud etc.

Principal, Dr. G.V.K.S.V.Prasad in his presidential address said that in a number of cases, phone calls & messages of students are recorded and they are blackmailed on the basis of these records and video footages. He advised students to refrain from sending photographs to strangers on social network and sharing personal ideas with them, as it could get them into trouble.

ABN ఆంధ్రజ్యోతి

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

**ఉంగుటూరు, నవంబరు 10:** సైబర్ నేరాలపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీఐ నవీన్ నరసింహమూర్తి అన్నారు. తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని ఆశ చూపి సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్ ద్వారా బ్యాంకు ఖాతాలోని డబ్బులకు ఎరవేస్తారని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. సైబర్ స్టాకింగ్, బెదిరింపులు, సైబర్ గ్రూమింగ్, హనీట్రాప్‌లలో పడకుండా ఉండడంపై ఆయన అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ షాపింగ్, ఉద్యోగాలు, ఓటీపీ మోసాలు ఎక్కువగా ఉన్నాయని, విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండాలని ఆత్కూరు ఎస్సై వీరంకి శేషకుమార్ సూచించారు. కళాశాల డైరెక్టర్ కె.రాజశేఖరరావు, ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీహరిబాబు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలకు గురికావద్దు

### ఇంజనీరింగ్ విద్యార్థులకు హితవు పలికిన సి.ఐ.




**గన్నవరం, నవంబర్ 10 వా ర్తప్రభ :** ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాలవలలో పడవద్దని సి.ఐ.నవీన్ నరసింహ మూర్తి ఇంజనీరింగ్ విద్యా ర్థులకు హితవు పలికారు. ఉంగుటూ రు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్ ,హనీట్రాప్ నేరాలపై అవగాహన సద స్సు జరిగింది. ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ఈరోజుల్లో క్రైమ్ అనేక రకాలమోసాలు జరుగుతున్నాయని ,ఎక్కువగా విద్యార్థులనే ట్రాప్ లోకి లాగేందుకు వివిధ రకాలుగా ఎర వేసి డబ్బులు లాగుతున్న సంఘటనలు చూస్తువున్నామని ,కనుక జర జాగ్రత్తా అంటూ హెచ్చరించారు.పలురకాల గేమ్స్ పంపుతూ ,సానిహిత్యం పెంచుకోవడం చేస్తూ డ్రగ్స్ అలవాటు చేస్తూ నేరాలకు పురుగోల్పు తున్నారని,అలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఆత్కూరు ఎస్ ఐ శేషుకుమార్ మాట్లాడుతూఆన్‌లైన్ ఉద్యోగాలు ,షాపింగ్ వంటి వాటి ఓటిపిఎస్ లు పంపుతూ మోసాలుచేసేందుకు వీలుకలుగుతుందని,కనుక వాటివిషయంలో విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు .ప్రిన్సిపాల్ డాక్టర్ జివిజికె ఎస్.ప్రసాద్ ,డైరెక్టర్ డా.రాజశేఖర్ ,ఎన్ ఎస్.ఎస్ పోగ్రాం ఆఫీసర్ డా శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.





